నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 8 జూన్ 2023

## పనులను వేగవంతం చేయండి

నవతెలంగాణ -కొల్లాపూర్

పట్టణ కేంద్రంలోని బుధవారం తెలంగాణ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తనిఖీ చేసి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. రూ. 20 లక్షలతో చేపడుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కళాశాల అభివృద్ధికోసం అదనంగా కోటి రూపాయల మంజూరు చేస్తానని అదన పుగదులు కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి ఉపయోగించుకోవాలని సూచించారు. కేసీఆర్ గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసి పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలకు ప్రత్యేక సౌకర్యాలు అందజేసారని, విద్యపట్ల వారి కృషి చాలా గొప్పదన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ గురుకుల పాఠశాల ఆర్‌సీవో ప్రిన్సిపల్ ప్రజాప్రతినిధులు, గురుకుల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## మలాబార్‌లో వారంరోజులు గాజుల ఉత్సవం

- 22 క్యారెట్ల పాత బంగారు మార్పిడిపై జీరో తగ్గింపు

**మహబూబ్ నగర్:** జిల్లా కేంద్రంలోని మలాబార్‌గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్‌లో ఈ నెల 7నుంచి 14 వరకు బంగారుగాజుల ఉత్సవం నిర్వహిస్తున్నట్లు స్టోర్‌హెడ్ శరత్ తెలిపారు. బుధవారం ఉత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు.. తమ షోరూంలో వినియోగదారులకు నమ్మకమైన తయారీ, రాళ్లతో కూడిన ధర, నికర ధర, నమ్మకమైన ఆభరణాల రాళ్లతో కూడిన నికర పట్టిక ధరతో అందిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు 22 క్యారెట్ల పాత బంగారు తిరిగి విక్రయించేటప్పుడు వందశాతం బంగారు మార్పిడి విలువతో కూడిన సేవలు ఇస్తామని తెలిపారు. బంగారు తయారీలు అంతర్జాతీయ న్యాయం నాణ్యత ప్రమాణాలతో కూడిన విధానం తయారీలో పాటిస్తామని తెలిపారు.

# కల్వకుర్తిలో అసెంబ్లీ ఎన్నికల వేడి..!

- ఊపందుకున్న రాజకీయ సమీకరణలు
- అధికార పార్టీ టికెట్ కోసం నాయకుల ముమ్మర ప్రయత్నం

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. అసెంబ్లీ ఎన్నికలకు మరో ఆరు నెలలు మాత్రమే గడువు ఉండడంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. అధికార పార్టీ టికెట్ కోసం పలువురు నాయకులు ముమ్మరంగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. ప్రతిపక్ష పార్టీల నాయ కులు సైతం ఈసారి అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందాలని ప్రయత్నిస్తున్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ టికెట్‌కోసం సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరోసారి ప్రయత్నిస్తుండగా, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సైతం అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. వారితో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, గోలి శ్రీని వాసరెడ్డి సైతం అధికార పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. అధిష్టానం మాత్రం నియోజ కవర్గంలో పలుమార్లు సర్వే నిర్వహించి సర్వే ఫలితాల ఆధారంగా టికెట్ ఇచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 40 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు రాబోయే ఎన్నికలలో టికెట్ ఇవ్వడం లేదన్న ప్రచారం సాగుతుంది. ఈ నేపథ్యంలోనే కల్వకుర్తిలో ఈసారి కొత్త వ్యక్తికి టికెట్ వచ్చే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతుంది. గత అసెంబ్లీ ఎన్నికలలో చివరి నిమిషంలో బీసీ కోటాలో జైపాల్ యాదవ్‌కు టికెట్ దక్కగా దాదాపు 3వేల మెజార్టీతో అతి కష్టం మీద విజయం సాధించారు. నియోజకవర్గంలో ఈసారి అలాంటి పరిస్థితులు కనిపించక పోవ డంతో బలమైన అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలిపేందుకు పార్టీ అధిష్టానం కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. పార్టీ అధిష్టానానికి ప్రతి సీటు కీలకము కావ డంతో గత ఎన్నికలలో కారు గుర్తును చూసి ఓటు వేసే అవకాశాలు లేకపోవడం తో ఈ పరిస్థితులు నెలకొన్నట్లు ప్రచారం సాగుతుంది.

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఎవరుంటారో..!**

గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వంశీచంద్‌రెడ్డి మూడో స్థానానికి పరిమి తమయ్యారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో ఏఐసీసీ కార్యదర్శి కొనసాగుతున్నారు. ఈసారి ఎన్నికలలో వంశీ పోటీ చేస్తారా లేదంటే కొత్త వ్యక్తికి టికెట్ ఇప్పిస్తారా అనేది అంత చిక్కడం లేదు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం సుంకిరెడ్డి వెంట నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు తిరుగుతున్నారు.



**బీజేపీ అభ్యర్థిగా మరోసారి పోటీలో ఆచారి.**

వరుసగా ఐదు పర్యాయాలు నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన తల్లోజు ఆచారి ఆరవ సారి ఎన్నికల బరిలో నిలిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆమనగల్లు పట్టణంలో గతంలో బీజేపీకి బలమైన అనుచరవర్గం ఉండేది ఈ మధ్య కాలంలో కొంతవరకు తగ్గినట్లు ప్రచారం సా గుతుంది. ఈసారి ఆయన పరిస్థితి ఎలా ఉంటుందో వేచి చూడాలి..

**ఉప్పల వెంకటేష్ ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారు**

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్న తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధమవుతు న్నా రు. అయితే ఆయన ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారనేది అంతచిక్కడం లేదు. కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఉప్పల వెంకటేష్ సైతం ప్రయ త్నిస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. గతంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ద్వారా జెడ్పీటీసీ ఏర్పాటుచేసి ఘన విజ యం సాధించారు. గతంలో కంటే ఈసారి కల్వకుర్తి నియో జకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రతి ఎన్ని కలలో విలక్షణమైన తీర్పు ఇచ్చే నియోజకవర్గ ప్రజలు ఈసారి ఎలాంటి తీర్పు ఇస్తారో వేచి చూడాలి.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని రాష్ట్ర సమగ్రశిక్ష పథక అదనపు సంచాలకులు గాజర్ల రమేష్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నదర్పల్లిలో నిర్వహించిన బడిబాట కార్యక్రమాన్ని రాష్ట్ర సమ గ్రశిక్ష పథక అదనపు సంచాలకులు గాజర్ల రమేష్ ఆకస్మికంగా సందర్శించారు. బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి మొట్టమొదట విద్యార్థి అప్లికేషన్ ఫారాన్ని నింపిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపిం చాలని సూచించారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు ప్రభుత్వమే అందిస్తుందన్నారు. నేటి వరకు ఎన్రోల్మెంట్ అయినా విద్యార్థుల వివరాలు యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు బాలుయాదవ్ బైకాని, దుంకుడు శ్రీనివాస్, రాజునాయక్, గ్రామ సర్పంచు, నాగ్యానాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్, ప్రధానోపాధ్యాయులు పా ఠశాల చైర్మన్లు, గ్రామస్తులు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## బ్రిడ్జ్ భూషణ్ సింగ్‌ను అరెస్టు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిడ్జ్ భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పట్టణంలోని సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీ కార్మికులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఎంపీని ప్రధానమంత్రి మోడీ, హెూం మంత్రి అమిత్ షాలు వెనికేసుకొస్తున్నారని ఆయన అన్నారు. బీజేపీ పాలనలో స్టేషన్లో మహిళలకు రక్షణ కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి ప్రమాదకరంగా మారిన ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సంఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు బాలస్వామి, బాలయ్య, వెంకటయ్య, రమేష్, రాములు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో సాగునీటి రంగంలో అద్భుత మార్పులు

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అధికారం చేపట్టిన తర్వాత సాగునీటి రంగంలో అద్భుత మార్పులు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఉన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన సాగునీటి దినోత్సవం సందర్భంగా ఆయన పాల్గొని ప్రసంగించారు. మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలో అనేక చెరువులను పునరుద్ధరించడం జరిగిందని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టార ని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరా అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, మున్సిపల్ చైర్మన్ సత్యం, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, మార్కెట్ మాజీ చైర్మన్ బాలయ్య, ఇరిగేషన్ అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేస్తాం



- మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు సాగునీటి సంగతి దేవుడు ఎరుగు తాగడానికి సైతం నీరు లేకుండా తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని... రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ విజన్ వల్ల తాగు తాగునీటి కష్టాలకు ముగింపు పలికామని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం జిల్లా నీటిపా రుదల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో నిర్వహించిన "సా గు నీటి దినోత్సవానికి" ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన అతి కొద్ది సమయం లోనే చిన్న రాష్ట్రం అయినప్పటికీ దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని, దేశంలో యాసంగిలో మొత్తం దేశవ్యాప్తంగా 96 లక్షల ఎకరాలలో వరి పంట సాగైతే, అందులో 56 లక్షలు కేవలం తెలంగాణ చేసిందని అయిం దని తెలిపారు. తాగునీరు లేని దశ నుంచి దేశంలోనే సగం పంటను పండించే స్థాయికి తెలంగాణ చేరుకుందన్నారు. గతంలో ఇరిగేషన్ శాఖకు ఎలాంటి గుర్తింపు ఉండేది కాదని ఇప్పుడు అందరికన్నా అత్యంత అద్భుతంగా ఇరిగేషన్ శాఖ పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. 2014 కు పూర్వం మే, జూన్ మాసంలో ఎండిపోయిన కంకులతో రైతులు కన్నీటితో కాలం వెళ్లబుచ్చేవారని, అలాంటిది ఎండాకాలంలో సైతం ఇప్పుడు చెరువులు, కాలువల్లో నీళ్ల ఉన్నాయని తెలిపారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే ఈ ప్రాం తమంతా సస్యశ్యామలం అవుతుందన్నారు. కరివెన, ఉదండాపూర్ రిజర్వా యర్లు పూర్తయితే మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క ఎకరా కూడా మిగలకుండా సాగు బడిలోకి వస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మంగళవారం నాగర్ కర్నూల్ పర్య టనలో పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి త్వరలోనే సాగునీరు అందిస్తామని ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్లు పూర్తయితే త్వరలోనే కాల్వల నిర్మాణానికి టెండర్లు పిలిచి పనులను పూర్తి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో నిర్మించిన చెక్ డ్యాముల వల్ల భూగర్భ జలాలు పెరిగాయని మంత్రి తెలిపారు. శ్రీశైలం నుండి నీటిని లిఫ్ట్ చేసి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా కోయిల్ సాగర్ అక్కడి నుంచి జూరాలకు తరలించే ఆలోచనలో ఉన్నట్లు ఆయన వివరించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా అన్ని చెరువులను నింపి సాగునీటితో పాటు చేపపిల్లల పెంపకాన్ని చేపడతామన్నారు. తెలంగాణ ఇంజనీర్లు కష్టపడి పనిచేసి రికార్డు సమయంలో కాలేశ్వరాన్ని పూర్తి చేసినట్లే వచ్చే సంవత్సరం నాటికి పాలమూరు- రంగారెడ్డి పథకాన్ని పూర్తి చేయాలన్నారు. కోర్టు కేసులతో ప్రాజెక్టు పనులు ఆలస్యమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. మహ బూబ్‌నగర్ నియోజకవర్గంలో చేపట్టనున్న చెక్ డ్యాముల నిర్మాణానికి త్వరలోనే టెండర్లు పిలవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది నాటికి పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల వద్ద పర్యాట కంగా అభివృద్ధి చేస్తామని, బోటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తామని తెలిపారు. మన ఊరు- మన భవిష్యత్‌గా భావించి ఉద్యోగులు పనిచేయాలన్నారు. జిల్లా సా గునీటి ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ రమణారెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు రం గారెడ్డి ప్రాజెక్టు ప్రగతిపై వివరించారు. అడిషనల్ కలెక్టర్ సీతా రామారావు, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, జిల్లా రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ కో -ఆప్షన్ సభ్యుడు రామలింగం, నీటిపారుదల శాఖ సీఈ రమణారెడ్డి, ఎస్ఈ చక్రధరం, అధికారులు వెంకటయ్య దయానంద్, శ్రీనివాసులుగౌడ్, మనోహర్ పాల్గొన్నారు.

## కోటి 25 లక్షల ఎకరాలకు సాగునీరు



నవతెలంగాణ -కొల్లాపూర్

సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఒక కోటి 25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్న స్వప్నం సహకారం కాబోతుందని స్పష్టమైన నాయకత్వంలో రాష్ట్ర సుభిక్షంగా ఉందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఇరిగేషన్ శాఖసభ అధ్యక్షులుగా ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాగునీటి దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీరు ఎంఏ హమిత్ ఖాన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాగడానికి నీళ్లలేవు దొరకని రోజుల్లో ఆనాడు చెరువులు నిండుకుండలా నేడు ఉన్నాయన్నారు. రైతు కన్నీళ్ల ఆనాడు ఉంటే రైతు సంక్షేమమే ఈనాడు కొనసాగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న సాగునీటి విధానాలు వారి మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణాలతో సుజాల రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం విరిజిల్లుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రాజెక్టులు పూర్తికావస్తున్నాయని, అందుకు అధికారులు నిరంతరం కృషి చేస్తూ అందరు కృషితో సాగునీరు తాగునీరు అందించేందుకు పనులు కొనసాగిస్తున్నారు. చెరువుల నిండుకుండలా ఉన్నాయన్నారు. మత్స్యకారులు చేపలతో జీవనోపాధి పొందుతూ రైతులు పంటలు సస్యశ్యామలంగా పండుతున్నాయన్నారు. ఇలాంటి చివరి పాలన అందించే ఏకైక వ్యక్తి కేసీఆర్ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేష న్ శాఖ అధికారులు, రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## నేడు డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ

నవ తెలంగాణ -జడ్చర్ల

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని ఎర్రగుట్ట సమీపంలో నియించిన ఇండ్లను, బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్‌బెడ్రూం ఇండ్లు అందజేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమానికి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరు కావాలని తెలుపుతూ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ, మండల, పట్టణ, నియోజకవర్గస్థాయి నాయకులు హాజరై కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని కోరారు.

## బీఆర్ఎస్‌లో చేరిక..



నవతెలంగాణ- రాజాపూర్

మండలంలోని దొండ్లపల్లిలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన వార్డుమెంబెర్స్ 1వ వార్డుమెంబెర్‌కు చెందిన పాలమూరు లింగమయ్యా, 3వ వార్డు మెంబెర్ కత్తెర రాధాకృష్ణ, సీనియర్ నాయకులు, కత్తెర నారాయణ, కత్తెర పెద్దకృష్ణయ్య, పటేల్ నరేందర్‌గౌడ్, కర్యకర్తలు కత్తెర శ్రీనివాసులు, పండ్ల శ్రీనివాసులు, కత్తెర శివప్రసాద్, శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమాన్యురెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువనేత అభిమాన్యురెడ్డి మాట్లాడుతూ..ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నియోజకవర్గ పరిధిలో గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధిని చూసి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టపానోత్సవంలో ఎంపీ, ఎమ్మెల్యే

నవ తెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి పూజా కార్యక్రమంలో బుధవారం ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ధ్వజస్తంభ ప్రతిష్టాపనపూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సుశీల, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహులు, దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమాన్యురెడ్డి, నరహరి, వివిధ గ్రామాలకు చెందిన అభిమానులు, కార్యకర్తలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మత్స్య ఉత్పత్తుల మేళా పోస్టర్ విడుదల

నవ తెలంగాణ- వనపర్తి

మత్స్య శాఖ ఆధ్వర్యంలో 8, 9, 10 వ తేదీలలో నిర్వహించనున్న " మత్స్య ఉత్పత్తుల మేళా" బ్రోచర్‌లను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం తన ఛాంబర్‌లో విడుదల చేశారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని బాలకృష్ణయ్య మినీ స్టేడియంలో మూడు రోజులపాటు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉత్పత్తుల మేళా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, సీపీవో వెంకటరమణ, మత్స్యశాఖ అధికారి రెహమాన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును పక్కనపెట్టిన కేసీఆర్

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

ఉమ్మడి పాలమూరు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల సాగు నీరు కోసం తొమ్మి దేళ్ల క్రితం శంకుస్థాపన చేసిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి ఆరోపించారు. బుధవా రం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతూ.. పాలమూరు జిల్లా ప్రజలను మరోసారి మోసం చేశారని వారు ఆరోపించారు. తొమ్మిదేళ్ల క్రితం భూత్పూర్ మండలం కరివేన వద్ద పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి రెండు న్నర సంవత్సరాల కాలంలోనే పూర్తిచేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి 9 గుంటల భూమికి సాగునీరు ఇవ్వలేదని వారు ఆరోపించారు. రెండు ఉమ్మడి జిల్లా పరిధిలో నాలుగు లక్షల 30వేల ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ఐదు రిజర్వాయర్ల కోసం ప్రణాళిక రూపొందించిన విషయం గుర్తుచేశారు. తెలంగాణకే తలమానికంగా ఉన్న లక్ష్మీదేవి పల్లి ఎత్తిపోతల రిజర్వాయర్ ప్రా జెక్టును ఉద్దేశపూర్వకంగానే పక్కన పెట్టారని వారు ఆరో పించారు. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రారంభించిన ప్రాజెక్టుల ద్వారా రైతులకు నీరు అందుతుందని బీఆర్ఎస్ పాలనలో ఇప్పటివరకు ఏ ఒక్క రైతు లబ్ధి పొందలేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా రైతులు ప్రభుత్వం చేస్తున్న కుట్రను గ్రహించి ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో మహిళా అధ్యక్షురాలు వసంత, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, సాయిబాబా తదితరులు ఉన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ -ధరూరు

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 28,37వ వార్డులలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి రాజవీధి, గాంధీచౌక్ సమీపంలో ఉన్న వ్యాపారస్తుల దుకాణాలకు మరియు ఇంటిం టికీ ప్రత్యేకంగా వెళ్లి ఈనెల 12న లిసీఎం కేసీఆర్ గద్వాల పట్టణానికి పలు అభి వృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచేస్తున్నారు. ఈ సందర్భంగాచైర్మన్ కేశవ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేసేందుకు ప్రతి వార్డులలో స్త్రీలు, పురుషులు అందరూ యూత్ సభ్యులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రంజిత్ కుమార్, క్రాంతి, వడ్డేకృష్ణ, రఘు, సోహెల్, ఇంతియాజు, తాయన్న, మాలిక్, సమీర్, రాము, వెంకటేష్, నజీర్, ఖాసీం, రహమాత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కన్వీనర్ నియామకం

నవ తెలంగాణ- వనపర్తి

టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ కుటుంబ సంక్షేమనిధి పథకం జిల్లా కన్వీనర్‌గా టి.హన్మంతు నియామకమయ్యారు. బుధవారం జరిగిన జిల్లా టీఎస్, టీయూటీఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా నియమిస్తూ కమిటీ తీర్మానం చేసింది. ఉపాధ్యాయుల సంక్షేమంకోసం, ఉపాధ్యాయుల కుటుంబానికి భరోసా ఇవ్వడానికి ప్రవేశపెట్టిన కుటుంబ సంక్షేమనిది పథకంలో చేరాలని కోరారు. ఈ మేరకు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఎస్ రవిప్రసాద్‌గౌడ్, డి కృష్ణయ్యల తో పాటు పలువురు జిల్లా కమిటీ నాయకులు ఆయనను అభినందించారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాలకు.. లక్కీ డిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక

**వనపర్తి :** గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 2023-24 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కోసం లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయ సమావేశ మందిరంలో లక్కీడిప్ ద్వారా విద్యార్థులకు సీట్ల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ద్వారా 3వ, 5వ, 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ పథకము ద్వారా పాఠశాలలో ప్రవేశానికి అర్హత పొందుతారని తెలిపారు. వనపర్తి జిల్లాలో మొత్తం 75 మంది గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో 20 సీట్లు భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. 3వ తరగతిలో 37 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 10 మందిని ఎంపిక చేశామని, ఇందులో ఏడుగుర్ను బాలురు, ముగ్గురు బాలికల సీట్లను భర్తీ చేసినట్లు వివరించారు. 5వ తరగతిలో 26 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, ముగ్గురు బాలురు, ఒక బాలిక, ఒకరు ఎరుకల వారితో పాటు మొత్తం ఐదు మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. 8వ తరగతిలో 9 మంది దరఖాస్తు చేసుకోగా, ముగ్గుర్ను బాలురు, ఒకరు బాలిక , ఒకరు ఎరుకల వారితో పాటు మొత్తం ఐదుగురిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు మొత్తం 20 సీట్లను డిప్ ద్వారా ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డీ. ఓ.పద్మావతి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, విద్య శాఖ ఎ.డి. నరహరి, ఎ.ఓ. ఆర్.దిలీప్ కుమార్, ఇమాన్, రాజ శేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల ధర్నా.. కమిషనర్‌కు వినతి పత్రం అందజేత




**వనపర్తి :** తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్, ఉద్యోగులు బుధవారం వనపర్తి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్- సీఐటీయూ అనుబంధం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. మున్సిపల్ కార్మికులను హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి -సమాన వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు మాత్రం వెయ్యి రూపాయలు పెంచి ఇతర కార్మికులకు వేతనాలు పెంచకపోవడం అన్యాయం. 11వ పీఆర్సీ ప్రకారం రూ. 19500/-, 22,750/-, 30040 వేతనాలు పెంచి ఇవ్వాలని మున్సిపాలిటీలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికులను పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ ఉద్యోగులకు జీపీఎఫ్ ఖాతాలను ప్రారంభించాలని, వనపర్తి పట్టణంలో ఈఎస్ఐ దవాఖాన ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు ఇస్తున్న వెల్ఫేర్ బోర్డులో మున్సిపల్ కార్మికులకు సభ్యులుగా చేర్చుకొని సంక్షేమ పథకాల అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్య ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరారు. వనపర్తి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా అనంతరం 15 డిమాండ్లతో కూడిన వినతి పత్రం మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రయ్య, జిల్లా నాయకులు గడ్డం కురుమయ్య, బాలు, కుష్టయ్య ,వెంకటమ్మ, గోపాలమ్మ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించాలి

- రాష్ట్ర బీసీ సంక్షేమ సివిల్ సప్లై శాఖ మంత్రి గంగుల కమలాకర్




**నవతెలంగాణ - వనపర్తి**

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 9న (శుక్రవారం) సంక్షేమ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ. సంక్షేమ, సివిల్ సప్లై శాఖ మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యం, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ దినోత్సవం రోజున కులవృత్తుల వారికి నియోజకవర్గం నుంచి 50 మంది చొప్పున లక్ష రుపాలయ చెక్కులను అందజేసేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కులవృత్తుల ను ప్రోత్సహించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష ఆర్థిక సహాయం అందజేస్తు న్నార న్నారు. అందువల్ల సంక్షేమ దినోత్సవం రోజున ఎట్టిపరిస్థితుల్లోనూ లక్ష రూపాయల పతాకాన్ని అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభించుకోవాలని తెలిపారు.అందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు తెప్పించుకొని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసుకోవాలన్నారు. కల్యాణలక్ష్మి మినహాయించి ఇప్పటివరకు 50 వేలకు మించి ప్రభుత్వ లబ్ది పొందిన వారిని కాకుండా ఇప్పటి వరకు లబ్దిపొందని పేదలకు ఈ పథకానికి ఎంపిక చేయాలని సూచించారు. అదేరోజున రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభించి ప్రజా ప్రతినిధుల ద్వారా లబ్దిదారులకు యూనిట్ల పంపిణీ జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ జూన్ 14న తెలంగాణ వద్యారోగ్య దినోత్సవ వేడుకలను సైతం ఘనంగా నిర్వహించాలని అందుకు పకడ్బందీగా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. ఉత్తమ సేవలు అందించిన వైద్య సిబ్బందిని గుర్తించి ప్రశంసా పత్రాలు, మెమెంటోలు ఇవ్వడం, ఆశాకార్యకర్తలు, ఎ. ఎన్.ఎంలకు చీరలు పంపిణీ చేయాలన్నారు. ఇంతకు ముందు పైలెట్ ప్రాజెక్ట్ కింద కే.సి.ఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ జరగని 24 జిల్లాల్లో ఆ రోజు పంపిణీ చేయాలనీ సూచించారు. కొత్త బి.పి కోట్ల పంపిణీ సైతం చేయాలని సూచించారు. నియోజక వర్గస్థాయిలో 1000 మందికి తగ్గకుండా వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన సూచనలు పాటించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 9న కుల వృత్తుల వారికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపడతామని,అందుకు ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. 4న వైద్య ఆరోగ్యదినోత్సవం ఘనంగా నిర్వహిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ డీ. వేణుగోపాల్ , బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనిల్, ప్రకాష్, అధికారులు పాల్గొన్నారు.

**సంక్షేమ దినోత్సవం నిర్వహించాలి : కలెక్టర్**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 9న జరిగే సంక్షేమదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ తేజ స్ నందలాల్ పవార్ ఆదేశిం చారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సంక్షేమ దినోత్సవం సంబరాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9న సమీకృత కార్యాలయ సముదాయ ప్రాంగణంలో సంక్షేమ దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో సంక్షేమ ఫలాలు పొందిన లబ్ధిదారులను ఈ వేడుకలకు ఆహ్వానించాలని తెలిపారు. అదేవిధంగా కుల వృత్తి వారిని ప్రోత్సహించి ఆర్థిక చేయుత అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన లక్ష రూపాయల పథకం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం కింద కులవృత్తి చేసుకునే వారికి ఒక్కో లబ్ధిదారునికి లక్ష రూపాయలు చెక్కు అందజేయడం జరుగుతుందన్నారు. గొర్రెల పంపిణీ కార్యక్రమం సైతం అదే రోజు ఉంటుందని ఈ ఏర్పాట్లకు సంబంధించి అధికారులు పకడ్బందీగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. వచ్చిన ప్రజలకు తాగు నీరు, భోజనాలు, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ఆర్డీవో పద్మావతి, డి. ఆర్ డి. ఒ నర్సింహులు, బి.సి. సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఊర చెరువు పనుల పరిశీలన



**వీపనగండ్ల :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధ వారం మండలంలోని సంపత్ రావుపల్లి గ్రామంలోని ఊర చెరువు పనులను ఎంపీఓ బద్రీనాథ్ నాయక్, గ్రామస్పెషల్ అధికారి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ పరిశీలించారు. చెరువుల పండుగ పురస్కరించుకొని ఊర చెరువులో పిచ్చి మొక్కలు, కంపచెట్లు, చెత్తచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉండేవిధంగా ఏర్పాట్లను పరిశీలించారు. సాయంత్రం గ్రామస్తులు బతుకమ్మలతో ఊర చెరువు దగ్గరకి చేరుకొని చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం భోజనం చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ రామేశ్వరరావు,పంచాయితీ కార్యదర్శి రాజాబాబు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



**ఆత్మకూరు :** పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. బుధవారం పట్టణంలోని రోడ్డు భవనాల అతిథి గృహం వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో గల పేదలకు ఇళ్ల స్థలాలు, ఆట్టి స్థలాలలో ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో 2008లో దాదాపు 900 మందికి ఇంటి స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగిందని, అట్టి పట్టాలు ఇవ్వడానికి సీపీఎం పార్టీ కృషి పోరాట ఫలితంగా వచ్చాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే 2022 జూన్ ,జూలై మాసాలలో పెద్ద మొత్తంలో దాదాపు 2000 మందితో తాహసీల్దార్ కార్యాలయం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అప్పట్లో ఉన్న తాహసీల్దారు నెల రోజులలో సర్వే చేయించి, స్థలం చూపించడం జరుగుతుంది అని చెప్పినప్పటికీ ఇప్పటివరకు సంవత్సరం కావస్తున్న ఆచరణ నోచుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి 15 రోజులలో పట్టాదారులకు భూమి చూపించి ఇల్లు మంజూరు చేయించాలని కోరారు. లేనిచో అట్టి ప్రదేశాలలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకునే కార్యక్రమం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ రాజు , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



**వనపర్తి :** అఖిల భారత రెజ్లర్ల ఫెడరేషన్ అధ్యక్షులు, బీజేపీ పార్లమెంటు సభ్యులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగును వెంటనే అరెస్టు చేయాలని సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. జూన్ 7న సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఢిల్లీలో మహిళా కుస్తీయోధులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా అఖిల భారత రెజ్లర్ల ఫెడరేషన్ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగును వెంటనే అరెస్టు చేయాలని దేశవ్యాప్తంగా సీఐటీయూ అన్ని అనుబంధ సంఘాలకు బుధవారం పని ప్రదేశాల్లో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో వనపర్తి పట్టణంలోని సీఐటీయూ అనుబంధ సంఘాలు వనపర్తి టౌన్ న్యూ గంజి బజార్లు హమాలీలు, హనుమాన్ టెక్డి బజార్ హమాలీలు , వనపర్తి వ్యవసాయ మార్కెట్ హమాలీలు, తోపుడుబండ్ల కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, ఆటో డ్రైవర్లు, వేరు వేరు గా ప్ల కార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ఢిల్లీలో భారతదేశానికి ప్రపంచ దేశాలలో మహిళా కుస్తీ యోధులు అనేక ప్రపంచ దేశాలతో కుస్తీ పోటీలలో గెలిచి , విజయాలు సాధించి భారతదేశానికి బంగారు పథకాలు సాధించిన, కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహిళలపై కుస్తీయోధుల ఫెడరేషన్ అఖిల భారత అధ్యక్షుడు బిజెపి పార్లమెంటు సభ్యులు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ మహిళలపై ఆగరానికి చోట తాకడం నా వద్దకు వస్తే నీకు మంచి జరుగుతుందని చెప్పడం, అనేక రకాలుగా వేధింపులు చేశారని ఈ మహిళా కుస్తీ యోధులు పోలీసులకు దరఖాస్తులు ఇచ్చారన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసినా ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. కాబట్టి వెంటనే అరెస్టు చేయాలని మహిళా రెజ్లర్ల పోరాటానికి భారత ప్రజలంతా మద్దతుగా నిలవాలని సీఐటీయూ విజ్ఞప్తి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్, జిల్లా నాయకుడు డి కురుమయ్య, వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు రాములు, బాలస్వామి, చంద్రయ్య,గోవింద్,చంద్రయ్య శాంతయ్య పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** బుధవారం బీజేపీ ఎంపీ భూషణ్ చరణ్‌ను సస్పెండ్ చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళల పట్ల హింస హత్యలను, హత్యాచారాలను పెంచి పోషిస్తున్నదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి విమర్శించారు .కనుక మహిళలు రెజ్లర్లకు న్యాయం జరిగే వరకూ కార్మిక వర్గం అండగా ఉంటామని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు భారతీయుడు, మున్సిపల్ కార్మిక సంఘం కోశాధికారి మైను, వైస్ ప్రెసిడెంట్ దాసు, బాలకృష్ణ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు సత్యమ్మ ,నవనీత, అంగన్వాడీ యూనియన్ నాయకులు రజక బాయ్, స్వర్ణలత, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వచ్చాకే సమకూరిన నీటి వనరులు

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**నవతెలంగాణ - వనపర్తి**

ఉమ్మడి రాష్ట్రంలో త్రాగునీరుకు, సాగునీరుకు అనేక ఇబ్బందులు ఉండేవని, ప్రస్తుత ప్రభుత్వంలో మిషన్ కాకతీయ ద్వారా అనేక చెరువులు, కాలువలు, ప్రాజెక్టులు అభివృద్ధి చేసి నీటి వనరులు సమకూర్చినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం వనపర్తి పట్టణంలోని పద్మావతి శ్రీనివాస గార్డెన్ లో ఏర్పాటుచేసిన "సాగునీటి దినోత్సవం" వేడుకలలో జిల్లా కలెక్టర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ గణప సముద్రం, కర్ని తండా, బుద్దారం, ఘనపూర్ కెనాల్, కల్వకుర్తి ఎత్తిపోతలు, బీమా, ప్రియదర్శిని, ప్రాజెక్టులను అభివృద్ధి చేసి సాగు నీటి సమస్యలను అధిగమించామన్నారు. గణప సముద్రం 24 కిలోమీటర్ల మేర కాలువను 11 నెలల్లోనే పూర్తి చేశామని, వాగుల మీద 15 చెక్ డ్యాంలను నిర్మించి, రైతులకు లబ్ది చేకూర్చినట్లు తెలిపారు. రూ. 30 కోట్లతో చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపి నట్లు మంత్రి తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి, ఏదుల రిజర్వాయర్ పూర్తయినట్లు మంత్రి తెలిపారు. 11 నెలల్లో ఘణపురం బ్రాంచ్ కెనాల్ నిర్మాణం చేసుకున్నామని, ఏదుల రిజర్వాయర్ ను 5 వేల ఎకరాల భూసేకరణ చేసి కేవలం ఏడాది 11 నెలలో పూర్తి చేశామన్నారు. 145 మెగావాట్లతో అత్యంత పెద్ద పంపులున్న ఎత్తిపోతల పథకం పాలమూరు రంగారెడ్డి అని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నదని, వ్యవసాయానికి వనరులు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. ఉమ్మడి జిల్లాలో సాగునీటికి, త్రాగునీటికి ఎన్నో సమస్యలు ఉండేవని, ప్రస్తుతం సమస్యలను అధిగమించి సంవత్సరానికి రెండు, మూడు పంటలు పండించుకునే స్థాయికి అభివృద్ధి చెందినట్లుకలెక్టర్ తెలిపారు. చిన్న పెద్ద ప్రాజెక్టులను ప్రారంభిస్తూ రూ. ఒక లక్ష 70 వేల కోట్లు పెట్టుబడులుగా అందించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయకట్టు 5.81 లక్షల ఎకరాలు ఉంటే, ప్రస్తుతం 17.23 లక్షల ఎకరాలకు పెంచినట్లు తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటి సమస్యలను పరిష్కరించామని, పంట విస్తీర్ణం పెరిగిందని, భూగర్భ జలమట్టం 5.36 ఫీట్లలో జల మట్టం లభ్యత ఉన్నట్లు తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు రికార్డును సృష్టిస్తున్నదని, గణప సముద్రం లిఫ్ట్, కర్నె తండా, బుద్దారం, ఘనపూర్ కెనాల్, బీమా ప్రియదర్శిని. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా రైతులకు పుష్కలంగా సాగునీరు అందు తున్నదని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. చెరు వులు, కాలువలు అభివృద్ధి చేసి వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నదన్నారు. మంత్రి కృషితో వనపర్తి జిల్లాకు సాగునీటి కొరత పరిష్కార మయిందని, భవిష్యత్ తరాలకు ఎలాంటి నీటి సమ స్యలు ఉండవని వివరించారు. ఈ సందర్భంగా మంత్రికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, నీటి పారుదల శాఖ ఈ ఈ మధుసూదన్, జిల్లా అధికారులు,నీటిపారుదల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక



**పెద్దమందడి :** మండలంలోని ముందరి తండా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ రమేష్ నాయక్ బుధవారం వనపర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ మన్నెపురెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, ముందరి తండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి :** ప్రజల సమస్యలను తీర్చడం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 11వ వార్డులో మార్నింగ్ వాకింగ్ లో భాగంగా బుధవారం మంత్రి నిరంజన్ రెడ్డి అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తామని అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలకు మంత్రి హామీ ఇచ్చారు. ప్రజల ఇబ్బందులు గమనించి ఇండస్ట్రియల్ జోన్ నుండి రెసిడెన్షియల్ జోన్ గా మార్పించామన్నారు. కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడ తామన్నారు. నీటి సమస్య పరిష్కారం కోసం వెంటనే ఒక బోరు వేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఆవుల రమేష్ , నాగవరం నరేష్, సుభాష్, పేట తిరుపతయ్య, వెల్డింగ్ రాములు, సూరి, సంపత్, శ్రీనివాసులు, ఎల్ఐసి రాములు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణ సహాయం అందజేసిన మేఘారెడ్డి



**పెద్దమందడి :** వనపర్తి మండలంలోని చందపూర్ గ్రామానికి చెందిన సోమేశ్వర్ రెడ్డి, కావలి మహేష్ జీవనం అయిన కోళ్ల షెడ్లు గత వారం వచ్చిన ఈదురు గాలులు, వర్షానికి పడిపోయి నేలమట్టమై కోళ్లు చనిపోయి దిక్కుతోచని స్థితిలో నిరాశ్రయులయిన వారిని ఆదుకోవాలని గ్రామస్తులు వనపర్తి నియోజకవర్గ నాయకులు మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన స్పందించి బుధవారం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి వారి కోళ్ల షెడ్డుల పునర్నిర్మాణానికి మానవతా దృక్పథంతో సోమేశ్వర్ రెడ్డికి రూ. 50,000, కావలి మహేష్‌కు రూ.50,000 అందజేశారు. దత్తాయిపల్లి గ్రామనికి చెందిన మరో బాధితుడు ఈదురుగాలులకు నష్టపోవడంతో జయరాములు కు 25,000 తక్షణ సహాయం అందించారు. అనంతరం సహాయం పొందిన వారు మాట్లాడుతూ మేఘారెడ్డి ఆపద కాలంలో తమను ఆదుకున్నందుకు జీవిత కాలం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, చాలమరెడ్డి, రాజు, మహేందర్,ె ంఖ్య గోపాల్,రాములు,రూప్ సింగ్ పాల్గొన్నారు.

**ఆలయంలో పూజలు**

వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండల పరిధి లోని గట్టుకడిపల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామిని మెగారెడ్డి దర్శించుకొని అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఖిల్లాఘన పూర్ మాజీ జెడ్పీటీసీ రమేష్ గౌడ్, సర్పంచ్ రాధా కృష్ణ, ముందరి తండా శంకర్, తిరుపతిరెడ్డి, వెంక టయ్య ,రాములు, శివ, వెంకటేష్, రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కాలువలకు మరమ్మతులు చేపట్టాలి

- కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు



**ఆత్మకూర్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న చెరువుల పండుగ కాదు ముందు సాగునీటి కాలువలో పూడిక తీసి మరమ్మతులు చేసి చివరి ఆయకట్టు రైతులకు సకాలంలో సాగునీరు అందించి, సంబరాలు చేసుకోవాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నాడు. బుధవారం ఆత్మకూ రు మండలంలో సాగునీటి కాలువలను పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం రాకముందే కాలువలకు రంధ్రాలు పడ్డ పెచ్చులు డిపోయిన లైనింగ్ పనులు చేపట్టి కాలువలను జమ్మూ మొలిసిన కాలువలను దెబ్బతిన్న కాలువలకు పిల్లకాలువలు ఇలా మరమ్మతులు లేక చివరి ఆయకట్టుకు సాగునీరు రాక ప్రతి సంవత్సరం రైతుల ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం, చెరువులపై సంబరాలు సబబు కాదని, రైతులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా కనీసం ముళ్ల పొదలనైనా తొలగించి నీరు అందించాలని కోరారు .వారం రోజుల్లో వర్షాకాలం ప్రారంభమవుతుందని కాలువలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10000 చొప్పున నష్టపరిహారం ఇస్తామని ప్రకటించి మూడు నెలలైనా పైసా ఇవ్వడంలేదన్నారు. రైతులు ఈ విధంగా సమస్యల్లో ఉంటే చెరువుల కట్టలపై సంబరాలు కాదు పంట కాలువలను పట్టించుకోండి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూరాల పరమేష్ ,నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు ,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినయ్ కుమార్ రెడ్డి ,అమరచింత మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి, మండల కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భగవంతు , మాజీ ఉపసర్పంచ్ గంగాధర్ బుచ్చన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

- రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి ప్రసాద్ గౌడ్

**వనపర్తి :** ఈ కుబేర్లో ఏడు, ఎనిమిది నెలల నుంచి పేరుకుపోయిన ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్యం ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రవి ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం టీ.ఎస్ యూటీఎఫ్ వనపర్తి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. జీపీఎఫ్ టీఎస్ జీఎల్ఐ, పార్ట్ ఫైనల్ , మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు మంజూరైన, ఈకుబేర్లో పెండింగ్లో ఉన్నాయని వీటిని విడుదల కోసం ఎన్నిసార్లు ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులకు గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రమోషన్లు బదిలీలు లేవని వెంటనే పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు . పాఠశాలలు ప్రారంభిస్తున్న నేపథ్యంలో పాఠశాల కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ వెంటనే పంపిణీచేయాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల భర్తీ చేయడానికి వెంటనే డిఎస్సీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య, ఉపాధ్యక్షురాలు కే .జ్యోతి, కార్యదర్శులు బి.వెంకటేష్ తిమ్మప్ప, చిరంజీవి, హన్మంతు,భగవంతు, వెంకటేశ్వర్లు, అగ్రిప్ప, రియాజ్ రామన్‌గౌడు ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



నవతెలంగాణ -తాడూర్

బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని ఉపాధ్యాయుడు హెచ్ ఎం అర్జున్ అన్నారు. బుధవారం మండలంలోని యాదిరెడిపల్లిలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడి బయట పిల్లలందరూ బడిలోకి చేర్పించాలని తల్లిదండ్రులకు సూచిం చారు. ప్రభుత్వ పాఠశాలలో అనేకమైన మౌలిక వసతులతో నాణ్యమైన విద్య ను అందించబడుతుందని, అదేవిధంగా రెండు రెండుజతల స్కూల్ డ్రెస్సులు ఉచిత మధ్యాహ్న భోజనంతోపాటు పొందిన ఉపాధ్యాయులచే చక్కని బోధన జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలోనే చేర్పించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం తిరుపతిరెడ్డి, పాఠశాల ఉపా ధ్యా యుడు విష్ణుమూర్తి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి పరామర్శ



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని కొత్త తండా కు చెందిన అరుణ అనే బాలిక గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. అనారోగ్యంతో బాధపడుతున్న అరుణను, చిన్న తండాకు చెందిన కిషన్ నాయక్, తుమ్మలకుంట తం డాకు చెందిన చందులాల్‌లను వైయస్సార్ టిపి కల్వకుర్తి నియోజకవర్గ కన్వీ నర్ చిమర్ల అర్జున్‌రెడ్డి బుధవారం పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ ఆధ్వర్యంలో వారికి కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో యెన్నం రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ప్రతినిధులను అవమానించడం సరికాదు

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సొాట కాశిం



నవ తేలంగాణ -అచ్చంపేట

గత 20సంవత్సరాలనుంచి క్రియాశీల రాజకీయాల్లో ఉంటున్న ఢిల్లీలో ప్రత్యేక అధికార ప్రతినిధి మంద జగన్నాదం, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పోతుగంటి రాములు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్‌ల ఫోటోలు లేకుండా సీఎం సభలో ఫ్లెక్సీలో ఏర్పాటుచేసి దళిత ప్రజాప్రతినిధులను అవమానించిన నాగర్ కర్నూల్ ఎమ్మె ల్యే మర్రిజనార్ధన్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కాసిం డిమాండ్ చేశారు. బుధవారం అచ్చంపేటలో సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు.. ఉదేశపూర్వకంగా చిల్లర రాజకీయాలు చేస్తూ.. దళితప్రజా ప్రతినిధులను అవమానిస్తే ఉరుకునేదే లేదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో మర్రి జనార్ధన్‌రెడ్డి వైఖరి మరవకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుక్కపురం మహేష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి గతంలో చైర్మన్ పద్మావతిని కూడా అవమానపరచారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే మర్రి వైఖరి మరకుంటే నీకు రాజకీయంగా దండోరా వేయడానికి సిద్ధంగా మాదిగలు ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దండోరా నేతలు లక్షమేశ్వర్, ప్రవీణ్, అమర్, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బీరం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలంలోని బుధవారం పెద్దకార్పాముల గ్రామానికి చెందిన బు ద్దుల శ్రీనివాస్‌రెడ్డి ఆహ్వానం మేరకు జిల్లా కేంద్రంలోని వైభవ్ గార్డెన్ లో వివాహ వేడుకలోపాల్గొని నూతన వధూవరులైన నూతన వధూవరులైన సుప్రియ-దిపక్ రెడ్డిను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వ దించారు. ఆయనతోపాటు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావుతోపాటు మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు.తదితరులు పాల్గొన్నారు.

## భారాస టికెట్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కే ఇవ్వాలి


నవ తెలంగాణ -వెల్దండ

జైపాల్ యాదవ్ కే తిరిగి భారాస టికెట్ ఇవ్వడం ఖాయమని, భారాస, బీసీ నాయకులు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీశైలం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీశైలం మాట్లాడుతూ.. మూడు సార్లు ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేశారని అన్నారు. 2023లో జరిగే శాసన సభ ఎన్నికల్లో కల్వకుర్తి భారాసా టికెట్, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జైపాల్ యాదవ్ కే ఇవ్వాలని అయన కోరారు.

## ఘనంగా సాగునీటి దినోత్సవం

నవ తెలంగాణ- బిజినేపల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సాగునీటి దినోత్సవంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసా య కళాశాల ఆడిటోరియంలో పాలెంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మర్రిజనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడి దశాబ్ద ఉత్సవాలు జరుపుకోవడం చాలా శుభ పరిమాణమని తొమ్మిది సంవత్సరాలకు ముందు తెలంగాణ ఎలా ఉందో నేడు తెలంగాణ ఎలా ఉందో ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. నీటిపారుదల ద్వారా పంట పొలాలకు నీరును అందించడం ప్రతి ఎగరకు నీరువచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేసిందని ఆయన గుర్తు చేశారు. నియోజక వర్గంలో 500 చెరువులకుగాను 420 చెరువులను తీసుకొని 170 కోట్లతో చెరువులను పునరుద్ధరణ చేయడం జరిగిందని, చెరువులు జలకలతో నిండి ఉండడంతో ప్రతి ఎకరాకు నీరందిస్తున్నామన్నారు. కేఎల్ఐ ద్వారా లక్ష ఎకరాలకు తెలకపల్లి, బిజినేపల్లి, నాగర్‌కర్నూల్, తిమ్మాజిపేట మండలాలకు నీరును అందిస్తున్నామని తెలియపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, ఏడీఏఎం మల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయకర్త పులిందర్‌రెడ్డి, పాలెం సర్పంచ్ గోవిందులావణ్య పాల్గొన్నారు.



## బ్రిడ్జ్ భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- సీఐటీయూ జిల్లా కో-శాధికారి జి అశోక్

నవ తెలంగాణ- కందనూలు

రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిడ్జ్ భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కో-శాధికారి జి అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బ్రిడ్జ్ భూషణ్ సింగులు వెంటనే ఎంపీ పదవీ నుంచి తొలగించి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ప్రజాప్రతినిధులు మహిళలను చిన్న చూపు చూస్తున్నారని వారికి దేశంలో రక్షణ కరువైం దన్నారు. మహిళల పోరాటానికి సీఐటీయూ ఎప్పుడు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ టీయూ నాయకులు హుస్సేన్, వెంకటస్వామి, భాస్కర్, రమేష్, నరేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# చెరువుల పండగను ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సాధించిన ప్రగతి, అభివృద్ధి, తెలంగాణ సంస్కృతిని తెలిపేలా ఈ నెల 8న ఊరూరా చెరువుల పండుగ ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమా వేశంలో ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ప్రత్యేకాధికారులతో ఊరూరాచెరువుల పండుగ కార్యక్రమ నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మంగళవారం నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన సీఎం కేసీఆర్ పర్యటనను విజయ వంతంగా నిర్వహించి, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన అధికారులందరికీ ఆయన అభినందించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వ కుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ కృత జ్ఞతలు తెలిపారు. 9 సంవత్సరాల అభివృద్ధిలో అధికారులంతా భాగ్యస్యములైన అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అభినందించి, ప్రశంసించిన అంశా న్ని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అధికార యంత్రాంగానికి అందించిన స్ఫూర్తితో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 8న నిర్వహించే ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని వైభోగంగా తెలంగాణ సంస్కృతిని ఉట్టి పడేలా ప్రతి గ్రామ చెరువు కట్టలపై నిర్వహించాలన్నారు. అన్ని గ్రామాల్లోని చెరువుల వద్దకు గ్రామంలోని ప్రజలు సాయంత్రం భారీ ర్యాలీగా బతుకమ్మలు, బోనాలతో తరలివెళ్లి, కట్ట మైసమ్మకు పూజలు జరిపి, అందరూ అక్కడే భోజనం చేసేలా ఏర్పాట్లుచేయాలని సూచించా రు. చెరువు కట్టల వద్దకు మహిళలు బతుకమ్మలు, బోనాలతో రావాలన్నారు. చెరు వు కట్టలపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆటలు, పాటలతో కట్ట మైసమ్మ పూజలు నిర్వహించి హాజరైన వారం దరికీ భోజన వసతి కల్పించాలని కోరారు. నేటి సాయం త్రంలోగా గుర్తించిన ప్రదేశాలను క్లీన్ చేసి పెట్టుకోవాలని, అధికారులందరూ ఆ గ్రామాల్లోనే బసచేసి చెరువుల పండగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా చెరువుల వద్ద సాయంత్రం పూట రక్షణ కల్పించాలని పోలీస్, జాలర్లు, గ్రామంలో ఉన్న గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. భోజనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల మనుచౌదరి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ మోతిలాల్, ఏవో శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# చెరువు కట్టపై బోనాలు, బతుకమ్మలు నిర్వహించాలి

- ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అధికారులు ప్రజాప్రతిని నిధులు ప్రతి ఊరిలో ఉన్న చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో చెరువుల పండుగనిర్వహణపై ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో జాతీయ జెండా ఆవిష్కరణ రైతు దినోత్సవం విద్యుత్ దినోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అదేవిధంగా ఈనెల 8న ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఊరిలో చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. స్థానిక సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి సమన్వయంతో వ్యవహరించి గ్రామ ప్రజలను చెరువుల పండుగలో భాగస్వాములు చేయాలని ఆయన సూచించారు. సాయంత్రం వేళ ప్రజలు చెరువు కట్ట మీదికి వచ్చేలా చూడాలని బోనాలు బతుకమ్మలు తదితర కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. నీటితో చెరువులను నింపడం చెరువులలో చేప పిల్లలను వదలడం చేపల పెంపకం ద్వారా మత్స్యకారులు లబ్దిపొందిన విధానం తదితర అంశాలపై ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు భోజన సౌకర్యం కల్పించాలని ఆయన సూచించారు. ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమా నికి ప్రభుత్వం విడుదల చేసిన నిధులను చెక్కుల రూపంలో ఆయా గ్రామాల సర్పంచులకు ఎంపీపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణశ్రీ, పలువురు అధికారు లు ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఎస్ఎల్బీసీ పనులు చేపట్టకుండా ప్రభుత్వం కుట్ర

- పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

నవతెలంగాణ -అచ్చంపేట

పాలమూరు, నల్గొండ జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు జలయజ్ఞంలో భాగంగా స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2005లో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పనులు చేపట్టకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా నిర్లక్ష్యం చేసి రెండు జిల్లాల ప్రజలకు తీరని ద్రోహం చేసిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మండల పరిధిలోని మన్నెవారిపల్లి శివారులోని ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును ఆయన సందర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న తీరును ప్రజలకు వివరించడానికి భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర అచ్చంపేట మండలంలో మూడు రోజుల కొనసాగుతుంది. పనుల పురోగతి వివరాలు సైట్ ఇన్చార్జి ఆర్పి సింగ్‌ని అడిగి తెలుసుకున్నారు. గ్రావిటీ ద్వారా నాలుగు లక్షల ఎకరా లకు సాగునీరు, వందల గ్రామాలకు తాగునీరు ఇచ్చే విధంగా డిజైన్ చేసిన ఈ ప్రాజెక్టును ప్రాధా న్యత క్రమంలో ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత రెట్టింపు స్పీడుతో పూర్తి చేసుకో వాల్సిన ఉండగా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఫలితంగా పది సంవత్సరాలుగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ కేవలం 10 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని కేసీఆర్ ప్రభుత్వం పూర్తిచే యలేక పోయిందన్నారు. దున్నపోతు నిద్రపోతున్నట్టుగా పనులు చేసిన కాంట్రా క్టర్కు బిల్లులు ఇవ్వకుండా కావాలని కుట్రపూరితంగా ఈ ప్రా జెక్టును పెండింగ్లో పెట్టిందన్నారు. 2259 కోట్ల రూపాయలతో పూర్తికావాల్సిన ఈ ప్రాజెక్టు బీఆర్ ఎస్ ప్రభుత్వం కాలయాపన చేయడం వల్ల అంచనా వ్యయం 4776 వేల కోట్ల రూపాయలకు పెరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే నాలుగు లక్షల ఎకరాల భూముల్లో పంటలు పండి ఎకరానికి రైతులకు 20 వేల రూపాయల చొప్పున ఆదాయం వచ్చి ఉండేదన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి నిధులు ఇవ్వకపోవడంతో 9 సంవత్సరాలుగా 4 లక్షల ఎకరాల భూములు బీడుగానే మారి రైతుల జీవితాలు దుర్భరంగా మారిందన్నారు. తెలంగాణలోని ఏడు ఉమ్మడి జిల్లాలకు తాగునీరు, సాగునీరు, హైదరాబాద్ పరిశ్రమలకు నీరందించేందుకు డిజైన్ చేసిన ప్రా ణహిత చేవెళ్ల ప్రాజెక్టు, జలయజ్ఞంలో ప్రారంభించిన ఎస్ఎల్బీసీ లాంటి ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటే మిషన్ భగీరథకు 42 వేలకోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండా ఉండేదన్నారు. మిషన్ భగీరథ పథకంలో వచ్చే కమిషన్ల కోసం జలయజ్ఞంలో ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం కిల్ చేసిప్రజలపై 42వేల కోట్ల రూపాయల అదనపు భారం వేసిందన్నారు. ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు పాదయాత్ర చేసిన వందల గ్రామాల్లో మిషన్ భగీరథ పథకంలో ట్యాంకులు కట్టి, పైపులు వేసి వదిలేశారు. నీళ్లు ఇవ్వడం లేదని వందల గ్రామాల్లో ప్రజలు చెప్పారు. అరకొరగా వచ్చిన గ్రామాల్లో అవి తాగడానికి పనికి రావడం లేదని పాదయాత్రలో ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జలయజ్ఞంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నిటిపై సమీక్ష నిర్వహించి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి సాగు, తాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి, డీసీసీ అధ్యక్షుడు వంశీ కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.



## ఆర్థిక సాయం అందజేత



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని పలుగుతండకు చెందిన కూకుడాల రాములు బు ధవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని సభ్యులు రమేష్ నాయక్ ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. మృతుడి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చౌదర్‌పల్లి ఎంపీటీసీ మోతిలాల్ నా యక్, సర్పంచ్ బక్యనాయక్, గోపాల్ నాయక్, ధర్మనాయక్, లాలునా యక్, నాను, కిషన్, శంకర్ నాయక్, దుర్గయ్య, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర బీసీ సంక్షేమ, సివిల్ సప్లై శాఖ మంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ -కందనూలు

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 9న సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, సివిల్ సప్లై శాఖ మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యం, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ దినోత్సవం రోజున కులవృత్తుల వారికి ప్రతి నియోజక వర్గం నుంచి 50మంది చొప్పున లక్ష రుపాలయ చెక్కులను అందజేసేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు. కులవృత్తులను ప్రోత్సహించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష రుపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నారన్నారు. అందువల్ల సంక్షేమ దినోత్సవం రోజున ఎట్టిపరిస్థితుల్లోనూ లక్ష రూపాయల పతాకాన్ని అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభించుకోవాలని తెలిపారు. అందుకు ఆన్లైన్ ద్వారా దర ఖాస్తులు తెప్పించుకొని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసుకోవాలన్నారు. కల్యాణ లక్ష్మి మినహాయించి ఇప్పటివరకు 50 వేలకు మించి ప్రభుత్వ లబ్దిపొందిన వారిని కాకుండా ఇప్పటి వరకు లబ్ధిపొందని పేదలకు ఈ పథకానికి ఎంపిక చేయాలని సూచించారు. అదేరోజున రెండోవిడత గొర్రెల పంపిణీ కార్యక్ర మం ప్రారంభించి ప్రజా ప్రతినిధుల ద్వారా లబ్ధిదారులకు యూనిట్ల పంపి ణీ జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ జూన్ 14న తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అందుకు పకడ్బం దీగా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. ఉత్తమ సేవలు అందించిన వైద్య సిబ్బందిని గుర్తించి ప్రశంసా పత్రాలు, మెమొంటోలు ఇవ్వడం, ఆశ, ఎఎన్ఎంలకు చీరలు పంపిణీ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన సూచనలు పాటించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 9న కుల వృత్తుల వారికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపడతా మని అందుకు ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. 14న వైద్యఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ ఎస్ మోతిలాల్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లపై స్పందించని తాసిల్దార్



ఉప్పునుంతల -నవతెలంగాణ

మండలం కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నలుగురు రైతుల నుంచి (మామూలు) లంచాలు వసూలు చేసిన విషయాన్ని నవతెలంగాణలో వార్తా ప్రచురించడం జరిగింది. ఉప్పునుంతల తాసిల్దార్ వీఆర్ఏసతీష్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇంతదారుణానికి మండల రెవెన్యూ కార్యాలయంలో అవినీతికి పాల్పడుతున్న, తాసిల్దార్‌కు తెలిసిన తెలి యనట్లు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నా డు. ఈ విషయంపై తక్షణమే చర్య తీసుకొని వీఆర్ఏ సతీష్‌ను నిధుల నుంచి తొలగించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం

నవ తెలంగాణ- బిజినేపల్లి

మండలంలో కృషివిజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం నందివడ్డేమాన్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఈ జోష్న గృహ విజ్ఞాన శాస్త్రవేత్త గర్భిణులు, బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ.. వారికి కావాల్సిన పోషకాలను లభించే ఆహార పదార్థాలు అందించాలని పోషక వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత ఆహార ద్వారా వచ్చే వ్యాధులను ప్రభావాలను వాటివల్ల వచ్చే ఇబ్బందికర పరిస్థితులను వివరిం చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పాలెం సుజాత, నీలావతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటమ్మ, సుగుణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బ్రిడ్జ్ భూషణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ- కల్వకుర్తి

రెజ్లర్‌పై బీజేపీ ఎంపీ బ్రిడ్జ్ భూషణ్‌సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడడంతో అతడిపై చర్యలు తీసుకోవాలని గత కొంతకాలంగా రెజ్లర్ల ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ కళ్లుండి చూడలేని కబోదిలా మారారని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కై లాబ్ బాబు అన్నారు. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలపై లైంగిక దాడులకు పాల్పడిన ఎంపీలను నరేంద్ర మోదీ కాపాడడంతో ప్రపంచంలో దేశం పరువు పోతుందన్నారు. ఈ విషయంలో ఢిల్లీ పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిడ్జ్ భూషణ్ సింగులు వెంటనే ఎంపీ పదవీ నుంచి తొలగించి పార్లమెంట్ సభ్య త్వాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున, మనోహర్, ఆరూరి కుమార్, డి రాధాకృష్ణ, రాజు, సహాయ కార్యదర్శి మంద సం పత్, రామ్మూర్తి, రవి ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, ప్రధాన కార్యదర్శి పరుశరాములు, లక్ష్మీదేవి, రాధిక పాల్గొన్నారు.




## కేసీఆర్ బహిరంగ సభ పై నాగం జనార్దన్ రెడ్డి ఫైర్

నవ తెలంగాణ -కందనూలు


రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ అంతా తప్పులు తడకగానే ఉందని నాగం అన్నారు. జిల్లా కేంద్రంలోని నాగం జనార్దన్ రెడ్డి నివాసంలో కేసీఆర్ సభాపై మీడియాతో నాగం మాట్లాడారు. 2017 లో వచ్చిన పహాని ఆధారంగా ధరణి పోర్టల్ నీ రాష్ట్ర ప్రభుత్వ తయారుచేసింద్రని, ధరణి మొత్తం తప్పుల తడాకగా ఉందన్నారు. ఆఫీసర్లకు వారి ఇష్టం వచ్చిన వారి పేర్లు నమోదు చేసుకునే విధంగా ఉందనీ తెలిపారు. ధరణి పోర్టల్ తో నేను కూడా ఒక సఫరర్ నీ, తన భూమి కూడా పోయిందనీ నాగం జనార్దన్ రెడ్డి చెప్పారు. ధరణి మొత్తం దరిద్రంగా ఉందన్నారు. రాష్ట్రంలో మిషన్ కాకతీయ ద్వారా ప్రజలకు ఒక ఎకరా భూమి కూడా పెరిగింది లేదని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ ఉపన్యాసాలకు పనికొస్తాడు తప్ప ప్రజలకు పనిచేసేందుకు పని కిరాడని చెప్పారు. నిన్న నాగర్‌కర్నూల్ సభలో సీఎం కేసీఆర్ మోసపూరిత ప్రకటనలు చేశాడనీ, ప్రజలకు సీఎం కేసీఆర్ క్షమాపణలు చెప్పాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటయ్య వల్లభరెడ్డి, పాండు, నాగన్నగౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రషీదు తప్పనిసరిగా తీసుకోవాలి




**నారాయణపేటటౌన్ :** వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసినప్పుడు వాటికి తప్పనిసరిగా బిల్లు(రషీదు) పొందాలని వినియో గదారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు బాలరాజు, కోశాధికారి ఆశప్పలు సూచిం చారు. బుధవారం నారాయణపేట మండలంలోని షేర్నపల్లి గ్రామంలో రైతులు, గ్రామస్తులకు కన్స్యూమర్ ఫోరంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వస్తువులు కొనుగోలు చేసినప్పుడు ఒరిజినల్ బిల్లులు (రసీదులు) తీసుకోవాలన్నారు. వస్తువులు నాణ్యత లోపిస్తే, నకిలీ అయినా, కేసు వేసు కోవడానికి ఆ బిల్లులు రెండు సంవత్సరాల వంకు వర్తిస్తాయని అన్నారు. బిల్లులు ఉంటే వినియోగదారుల ఫోరంలో కేసు వేసే వెసులుబాటు ఉంటుందన్నారు. రైతులు, ప్రజలు పత్తి విత్తనాలు, వడ్లు, ఎలక్ట్రికల్ వస్తువులు ఇతరత వసూలు కొన్నప్పుడు ఒరిజినల్ బిల్లులు తీసుకోవాలని సూచించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1915 కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వెంకట్రాములు, మంజునాథ , పొదుపు సంఘం అధ్యక్ష , కార్యదర్శులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలి



**ఊట్కూర్ :** నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న జల దినోత్సవం సందర్భంగా జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ ఊట్కూర్ చెరువు సమీపంలోని జూరాల నుంచి కొడంగల్ వరకు సర్వే చేసి పాతిన రాయి దగ్గర నల్ల టీ షర్ట్ నల్ల బెలూన్లు ఎగరవేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 69 అమలు చేసి నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని కోరారు. జల దినోత్సవం నారాయణపేట జిల్లా రైతులకు సాగునీటి కష్టాల దినంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గవర్నర్ జారీ చేసిన జీవో 69 అమలు చేసి ఉంటే ప్రస్తుతం జిల్లా మొత్తం సస్యశ్యా మల ంగా మారేదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ జీవో రద్దు చేయడం వల్ల ఇప్పటికీ కూడా నారాయణపేట జిల్లా రైతులకు సాగునీరు రాలేదని పేర్కొన్నారు. జీవో 69 అమలు చేసి నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని డిమాండ్ చేశారు.

## మజ్జిగ పంపిణీ



**నారాయణపేట టౌన్ :** 1981- 83 సంవత్సరంలో నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ఇంటర్ గ్రూప్ సేవలు అమోఘం అని ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు అన్నారు. బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ స్థానిక సరాఫ్ బజార్‌లోని సెంటర్ చౌక్ లో గత రెండున్నర నెలలుగా ప్రజల దాహార్తిని తీరు స్తున్న ఇంటర్ గ్రూప్(1981-83 ) ప్రభుత్వ జూనియర్ కళాశాల నారాయణపేటవారు చలి వేంద్రం నిర్వహించడం ప్రతి బుధవారం మధ్యాహ్నం మజ్జిగ పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు. 40 ఏళ్ల తర్వాత అందరూ గత సంవ త్సరం ఒక్క దగ్గర గుమి గూడడం ఒక ఎత్తయితే, అదే స్ఫూర్తితో ఈ సంవ త్సరం సమాజంలోని దాహార్థులకు నీరు, మజ్జిగ పంపిణీ, తదితర సేవా కార్యక్రమాలు చేపట్టడం అందరికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్య గౌడ్, విశ్వహి ందూ పరిషద్ జిల్లా నాయకుడు మేళగిరిరావు కాంబ్లే ,బివిఎస్ రెడ్డి ఇంజ మూర్ జగదీశ్, రామక్రిష్ణ కళ్యాణి ,ఆనంద్ ధోత్రే, సత్యనారాయణ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, సాక సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు లక్కీ డిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక



**నారాయణపేట టౌన్ :** గిరిజన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ పాఠశాలలను ఏర్పాటు చేసిందని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు విద్యార్థులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో యాదమ్మ, జీసీడీఓ పద్మా నళిని, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీని తక్షణమే అరెస్టు చేయాలి

**ధరూర్ :** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిడ్జి భూషణ్ శరణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఎంపీని తక్షణమే అరెస్టు చేయాలని గత రెండు నెలలుగా మహిళా రెజ్లర్లు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా పాత బస్టాండు ఆవరణలో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెజ్లర్ల పైనే దాడికి పాల్పడడాన్ని నిరసిస్తూ ఈ దేశ ప్రజలు ఈ పోరాటానికి మద్దతుగా నిలవాలని, వారికి న్యాయం జరిగేంతవరకు సీఐటీయూ కార్మిక సంఘాలు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ , జిల్లా నాయకులు కొత్తపల్లి నరసింహ , హమాలీ కార్మికులు నరసింహ, వెంకటేశు పరమేషు, నరసింహ , రామాంజనేయులు , ఆది కృష్ణ, రఘు తదితరులు పాల్గొన్నారు.




## కక్షిదారుల పాలిట లోక్ అదాలత్‌లు వరం : సీఐ



**నారాయణపేటటౌన్ :** రాజీ మార్గం రాజమార్గం అని , నారాయణపేట సర్కిల్ పరిధిలోని ప్రజలు కేసుల పేరుతో ఏండ్ల పాటు కోర్టుల చుట్టూ తిరిగే కక్షిదారుల పాలిట లోక్ అదాలత్ వరం అని సీఐ రవి బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లతో అప్పీలు లేని పరిష్కారమని , ఇరువర్గాల అంగీకారంతోనే శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. 10వ తేదీన వరకు కేసులు రాజీ చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సివిల్, క్రిమినల్ కేసులతో పాటు ప్రీ లిటిగేషన్ కేసుల్లోనూ ఇరు వర్గాలకు రాజీ కుదిర్చి శాశ్వత పరిష్కారాన్ని చూపెడుతుందని అన్నారు. చిన్నపాటి గొడవలు నుంచి ఆర్థిక లావాదేవీలు, బీమా, భూ వివాదాలు, డ్రంకెన్ డ్రైవ్, అత్తింటి వేధింపులు, మనోవర్తి, చట్టరీత్యా రాజీకీ కేసుల్లో పైసా ఖర్చు లేకుండా న్యాయం జరిగేలా న్యాయమూర్తులు పరిష్కారాలు మార్గాలను చూపెడతారని అన్నారు. లోక్ అదాలత్‌లో ఒకసారి కేసు పరిష్కారమైతే మరోసారి అదే కేసు విషయంపై కోర్టు మెట్లు ఎక్కే అవసరం లేకపోవడంతో రోజురోజుకు ఆదరణ పెరుగుతున్నదని పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**ఉండవల్లి :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. బుధవారం అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా సాగునీటి దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతు రాజ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశే ఖర్‌రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. దేశం మొత్తం అభివృద్ధి సాధి స్తున్న తెలంగాణ వైపు చూస్తున్నదని అన్నారు. రైతులకు సాగునీటి సమస్యలు తీరుతున్నా యన్నారు. నేడు సాగునీటిలో ఎంతో పురోగతి సాధించా మన్నారు. ఐదు లిఫ్ట్ ఇరిగేషన్‌ల ద్వారా 10,000 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు ప్రాజె క్టుల ద్వారా 25 వేల ఎకరాలకు నీరందుతుందని తెలిపారు. మల్లమ్మకుంట, జుల కల్, వల్లూరు రిజర్వాయర్ పనులు పూర్తయితే నియోజకవర్గంలో సాగునీటి సమ స్య ఉండదన్నారు. కేంద్రం, రాష్ట్రంపై సవతి ప్రేమ చూయిస్తుందని, రైతు పండి ంచిన పంటలను కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉన్న నిర్లక్ష్య ధోరణి వల్ల రైతు ఇబ్బందులు పడకూడదని రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోలు చేస్తు న్నట్లు తెలిపారు. ముచ్చ టగా మూడోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కావడం ఖాయం అని జోష్యం చెప్పారు. ముందుగా జాతీయగీతం , పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల్లోని ఎంపీపీలు మిస్సమ్మ, మనోరమ, జెడ్పీటీసీలు కాశి , పోగురాజు , మండల అధ్య క్షులు, ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారాంరెడ్డి , నీటిపారుదల శాఖ అధికారులు విజయ్ కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, మండలాల్లోని ఏఈలు రాజు , శ్రీనివాసులు , హేమంత్ రెడ్డి బాలస్వామి, లస్కర్లు , వర్క్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




# బోసిపోయిన జల దినోత్సవ ఉత్సవాలు

**నారాయణపేట టౌన్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి 9 సంవత్సరాలు ముగిసి పదవ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలో బుధవారము సాగునీటి దశాబ్ది ఉత్సవాలు అధికారులు లేక బోసిపోయినట్టు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండేదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు నీటి సౌకర్యం కల్పించినట్లు చదివి వినిపించారు. నియోజకవర్గంలో 485 చెరువులకు గాను, 305 చెరువుల మరమ్మత్తు పనులు చేపట్టినట్లు అందుకు రూపాయలు 2359.13 ఖర్చు చేసినట్లు వినిపించారు. నారాయణపేట కొండ రెడ్డి పల్లి చెరువును మినీ ట్యాంక్ ండుగ తీర్చి దిద్దినట్లు తెలిపారు. దశాబ్ది ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు గైర్హాజరయ్యారు. ఈ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమానికి పేట అడిషనల్ కలెక్టర్ మధ్యలో వచ్చి కొంత శోభ నిచ్చారు. ఉత్సాహలకు హాజరయ్యే ప్రజా ప్రతినిధులకు, ప్రజల కోసం ఏర్పాటు చేసిన కుర్చీలలో ప్రజలు లేక ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. జిల్లా కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలకు అధిక మొత్తంలో ప్రజలు నాయకులు ఎందుకు రాలేదని అక్కడికి వచ్చిన పట్టణ ప్రజలు కొంతమంది చర్చించుకున్నారు.కార్యక్రమంలో సంబంధిత నీటి శాఖ అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, జడ్పిటిసి అంజలి రాములు ముదిరాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంఈఓ

**అలంపూర్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అని ఎంఈఓ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం అలంపూర్ మండలంలోని ఉట్కూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథ మిక పాఠశా లలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పుతూ ప్రతి సంవత్సరం గురుకులాలకు 5 నుంచి 7 మంది విద్యార్థులు ఎంపిక అయ్యేవిధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలను ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. తల్లిదండ్రులు కూడా ఎస్ఎంసీ సమావేశాలకు హాజరవుతూ వారి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలను, నోటుబుక్కులు, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్యను అందుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేస్తున్న ఉట్కూర్ పాఠశాల ఉపాధ్యాయులను, అంగన్వాడీ ఉపాధ్యాయురాలును ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఎస్ఎంసీ చైర్మన్ తాహేరాబేగమ్, జెడ్పీహెచ్ఎస్ క్యాతూర్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు బాలజీ కృష్ణకుమార్, ప్రధానోపా ధ్యా యులు సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సలీం, వెంకటేష్, రాజు, రికార్డ్ అసిస్టెంట్ వెంక టస్వామి, అంగన్వాడీ అరంజ్యోతి, గ్రామప్రజలు పులేందర్, నాగరాజు, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వాయర్లు పూర్తి చేయకుండా ఉత్సవాలు ఎలా చేస్తారు..





**అలంపూర్ :** తుమ్మిళ్ల ఎత్తిపోతల రిజర్వాయర్లు పూర్తి చేయకుండానే తెలంగాణ నీటి పారుదలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు దశాబ్ది ఉత్సవాలు ఎలా చేస్తారని బీఎస్పీ నాయకులు ప్రశ్నించారు. బుధవారం అలంపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ దశాబ్ది ఉత్సవాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎంసీ కేశవ్ రావు, జిల్లా ఇంచార్జి ఎంజి కృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు మహేష్, నియోజకవర్గ ఇంచార్జి మధుగౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవిచందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీఎస్ రిజర్వాయర్ విషయంలో అలంపూర్ ప్రజలను మోసం చేసి నీటిపారుదల దశాబ్ది ఉత్సవాలు జరపడం సిగ్గుచేటని, మల్లమ్మ కుంట, జూలకల్, వల్లూరు రిజర్వాయర్లను పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తమ ఫార్మ్ హౌస్ కి నీళ్ల తెచ్చుకోవడానికి ఎంతో ఖర్చు చేసిన కేసీఆర్ అలంపూర్ అభివృద్ధికి ఎంత ఖర్చు చేశారో చెప్పాలన్నారు. అలంపూర్ వరద బాధితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని కోరుతూ తాహసీల్దార్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం బీఎస్పీ నాయకులు ఏక్ నోట్ - ఏక్ ఓట్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలంపూర్ పట్టణ కేంద్రంలో ప్రతి షాపు తిరిగి ప్రతి ఒక్కరి దగ్గర కనీసం ఒక్క రూపాయి వసూలు చేస్తు ఓటు కూడా వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్ కుమార్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు యామని సుంకన్న, మండల అధ్యక్షుడు నాగరాజు, మండల కన్వీనర్ సురేష్, సుధాకర్, రాజోలి మండల అధ్యక్షులు వెంకటేష్, ఇటిక్యాల మండలం అధ్యక్షులు తిరుపాల్, మహేందర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## తాహసీల్దార్‌కు వినతి

**అలంపూర్ :** గృహ లక్ష్మీ పథకం ద్వారా అలంపూర్ మండలంలోని క్యాతూర్ గ్రామంలో పేదలకు ఎస్సీ కాలనీ ప్రభుత్వ స్థలంలో, డబల్ బెడ్ రూమ్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ బుధవారం తాహసీల్దార్ సుభాష్ నాయుడుకి సీపీఎం గ్రామ కార్యదర్శి బంగారు రఫీ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంగారు రఫీ మాట్లాడుతూ గ్రామంలో చాలామంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు 20 డబుల్ బెడ్రూంలు మాత్రమే నిర్మించి ఇచ్చిందని తెలిపారు. మిగిలిన పేదలకు స్థలాలు ఇచ్చి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.

## వాల్మీకి ఆలయానికి రూ.25వేల విరాళం

**ధరూర్ :** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వాల్మీకి దేవాలయానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు ధరూర్ గ్రామ అధ్యక్షుడు అడవి ఆంజనేయులు, కమిటీ బృందం సభ్యులు కలిసి రూ.25 వేల నగదును వాల్మీకి కమిటీ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు గ్రామ అధ్యక్షుడు మాట్లాడుతూ ధరూర్ మండల కేంద్రంలో వాల్మీకి దేవాలయ నిర్మాణానికి రాబోయే రోజుల్లో తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోజగదీష్,శ్రీను, వెంకటేష్ నాయుడు, రవీందర్ నాయుడు, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.



## సీఎం సభను విజయవంతం చేయండి

**గట్టు :** ఈనెల 12న ముఖ్యమంత్రి కేసీఆర్ గద్వాల పట్టణానికి విచ్చేస్తున్న సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ జంబు రామన్ గౌడ్, గట్టు ఎంపీపీ జై విజయ్ కుమార్ , మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు హనుమంతు , ఆలూరు ఎంపీటీసీ ఆనంద్ గౌడు కోరారు. గట్టు మండలంలోని తుమ్మలచెరువు , వాయలకుంట తండా ,బసాపురం, రాయపురం, గొర్లఖాన్దొడ్డి తదితర గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**ఊట్కూర్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్ ఎన్ టీ అధికారులు బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధారెడ్డి, ఈశ్వర్ , రవిశంకర్ , భూమేష్ , ప్రతి కుమార్, అత్తార్, శివశంకర్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలకు అవగాహన



**ఊట్కూర్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఊట్కూర్ ఆధ్వర్యంలో మండలంలోని కొల్లూరు గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో తల్లులకు ఐరన్ ఫోలిక్ మంత్రాలు తీసుకునే విధానం, మాత శిశు సంరక్షణ కార్డులు , తల్లి విద్యల బొమ్మను ఏ విధంగా కలపాలి తదితర అంశాలపై వైద్యశాఖ అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయ కుమార్ , పర్యవేక్షకులు మణిమాల , ఆరోగ్య కార్యకర్త మహేశ్వరి , ఆశా కార్యకర్తలు ఉమాదేవి, సురేఖ, అంగన్వాడీటీచర్ , పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం



**మరికల్ :** మండలకేంద్రంలో తీలేరు గ్రామంలోని అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసనం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ రేవతమ్మ హాజరై మూడు సంవత్సరాలు నిండిన, చిన్నారులకు అన్న ప్రాసనం చేశారు . విద్యార్థులకు పలక అందించి అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి సౌందర్య , ఎంపీటీసీ సునీత, వార్డ్ మెంబర్లు భద్రప్ప , అంగన్వాడీ చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి జల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**మరికల్ :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం నిర్వహించనున్న జల దినోత్సవంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సెక్రటరీ శ్రీనివాసరావు, సర్పంచ్ గోవర్ధన్ కోరారు. పెద్ద చెరువు, కట్ట మైసమ్మ దేవత పూజా కార్యక్ర మాలు, బతుకమ్మ సంబరాలు, బోనాల ఊరేగింపు ఉంటుందని తెలిపారు. మరి కల్ గ్రామం ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు ,మహిళలు, మేళా సంఘాలు, విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం భోజన సౌకర్యం ఉంటుందని అన్నారు.

## చెరువు పరిశీలన

**గట్టు :** తెలంగాణ దశబ్ది జల ఉత్సవాల సందర్భంగా చెరువు ప్రాంగణ స్థలాన్ని గట్టు సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి, స్పెషల్ ఆఫీసర్ సత్యంచ, కో ఆప్షన్ సభ్యులు సత్యనారాయణలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 3. గంటలకు భోజన సౌకర్యం ఉంటుందని సర్పంచ్ తెలిపారు. రైతులు, ప్రజలు, యువకులు, పెద్దలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

